విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 14 జులై 2025 పేజీలు : 6 వెల : 2.00

## విలక్షణ నటుడు కోటా శ్రీనివాసరావు మృతిపై ప్రధాని మోదీ సంతాపం



విలక్షణ నటుడు కోట శ్రీనివాస్‌రావు మరణంపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్పందించారు. ఆయన మృతి పట్ల ప్రధాని సంతాపం తెలిపారు. కోట శ్రీనివాస్‌రావు కుటుంబసభ్యులకు ప్రధాని మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ కోటా శ్రీనివాస్‌రావు మరణంపై సంతాపం తెలిపారు. కోటా శ్రీనివాస్‌రావు మరణం చాలా బాధాకరమని అన్నారు. ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞకు గుర్తుండిపోతారన్నారు. కోటా శ్రీనివాస్ రావు తన అద్భుతమైన నటనతో తరతరాలుగా ప్రేక్షకులను ఆకట్టుకున్నారని మోదీ అన్నారు. సామాజిక సేవలో కూడా ఆయన ఎప్పుడూ ముందంజలో ఉన్నారని మోదీ తెలిపారు. పేద, అణగారిన వర్గాలకు సాధికారత కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని మోదీ తెలిపారు.కాగా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కోట శ్రీనివాస్ రావు ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు తుదిశ్వాస విడిచారు. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. తన అద్భుతమైన నటనతో విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్న కోటా శ్రీనివాస్ రావు సుమారు 750కిపై ట్లో నటించాడు. ఆయన నటనకు గాను 2015లో కోట శ్రీనివాసరావుకు పద్మశ్రీ పురస్కారం వరించింది. ఇదే కాకుండా ఆయనకు మరో 9 నంది అవార్డులు కూడా వచ్చాయి.

### మరో ప్రముఖ నటుడిని కోల్పోయిన తెలుగు ఇండస్ట్రీ

## కోట శ్రీనివాసరావు కన్నీటి వీడ్కోలు




తెలుగు ఇండస్ట్రీలో కోట శ్రీనివాసరావు వంటి నటుడే లేడు అని నిరూపించుకున్నారు. ఊహించినదానికంటే వెయ్యి రెట్ల అభిమానం, వందలాది సినిమాలు చేసి సంపాదించిన కోట్లాది ఆస్తి. అయినా కోట మనసు సంతోషించలేదు. పైగా గుండెలోని దుఃఖం తనను వెంటాడుతూనే ఉండేది. కారణం కొడుకును కోల్పోవడం.ఎలా మర్చిపోతాను 2010 జూన్ 21న రోడ్డు ప్రమాదంలో కోటా కుమారుడు ఆంజనేయ ప్రసాద్ మరణించాడు. తనకు తలకొరివి పెట్టాల్సిన కొడుక్కి.. తానే అంత్యక్రియలు చేయాల్సి రావడంతో తల్లడిల్లిపోయారు. ఆ బాధ నుంచి బయటపడ్డారా? అని అడిగినప్పుడు మర్చిపోవడానికి ఇదేమైనా జ్ఞాపకమా? జీవితం.. ఎలా మర్చిపోతాను? ఓ నిట్టూర్పు విడిచారు. కానీ నటనలో బిజీగా ఉండటం వల్ల ఆ బాధను ఎంతో కొంత తట్టుకోగలిగాను అని అనేవారు.పెళ్లయ్యాక కష్టాలు ఇదొక్కటే కాదు.. ఆయన జీవితంలో కష్టాలకు కొదవలేదని కోట మాటల్లోనే తెలిసింది. గతంలో ఓ ఇంటర్వ్యూలో కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నాకు 1968లో రుక్మిణితో పెళ్లయింది. 1973లో నా భార్య డెలివరీ అయినప్పుడు ఓ విషాదం జరిగింది. ఆమె తల్లి చనిపోయారు. అప్పుడు నా భార్యకు చిన్నగా షాక్‌లాంటిది వచ్చింది. దాన్ని నేను గమనించలేకపోయాను. తర్వాత తను సైకియాట్రిక్ పేషెంట్‌గా మారిపోయింది. 30 ఏళ్లపాటు నేనెవరో కూడా గుర్తుపట్టలేదు. తను తిట్టినా ఓర్పుగా సహించాను. ఎందుకంటే తను నా భార్య. ఈ విషయం నాకు క్లోజ్‌గా ఉండేవారికి మాత్రమే తెలుసు. ఎవరికీ చెప్పలేదు...ఒంటరిగా కన్నీళ్లు నా రెండో కూతురు ఎంకాం చదివింది. ఎప్పుడూ రిక్షా ఎక్కలేదు అని విజయవాడలో బంధువులతో కలిసి రిక్షా ఎక్కింది. ఎదురుగా బ్రేకులు ఫెయిలైన లారీ రిక్షాను గుద్దింది. ఆ ప్రమాదంలో కొందరు చనిపోగా నా కూతురు కాలు కోల్పోయి ప్రాణాలతో బయటపడింది. బ్యాంకులో ఎవరిదగ్గరైతే గుమాస్తాగా పనిచేశానో ఆయనే నాకు వియ్యంకుడయ్యాడు. నా కూతురు జీవితం బాగుపడిందని సంతోషించేలోపే నా కుమారుడు చనిపోయాడు. ఆ భగవంతుడు ఎంత పేరిచ్చాడో అన్ని కష్టాలిచ్చాడు. ఇవన్నీ గుర్తుచేసుకుని అప్పుడప్పుడు ఇంట్లో కూర్చుని ఏడుస్తూ ఉంటాను అని కోట ఎమోషనలయ్యారు. కాగా కోట శ్రీనివాసరావు జూలై 13న అనారోగ్యంతో కన్నుమూశారు.

### క్యూ న్యూస్ కార్యాలయంపై

## మరోసారి దాడి




మేడిపల్లిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి సంబంధించిన క్యూ న్యూస్ కార్యాలయంపై మరోసారి దాడి జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాగృతి కార్యకర్తలు క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి చేశారు.మల్లన్న కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్, అద్దాలను ధ్వంసం చేశారు. దాడి సమయంలో పరిస్థితిని అదుపు చేసేందుకు మల్లన్న గన్‌మెన్ గాల్లోకి 5 రౌండ్ల కాల్పులు జరిపాడు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొనడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఆఫీస్‌పై దాడి జరగడంతో సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. తీన్మార్ మల్లన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. జర్నలిస్ట్ సంఘాలు, ప్రజా సంఘాలు ఈ దాడిని తీవ్రంగా ఖండిచాయి. మీడియా సంస్థలపై దాడులు చేయడం సరికాదని తీన్మార్ మల్లన్న అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారని తీన్మార్ మల్లన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తమిళనాడులో భారీ అగ్నిప్రమాదం





తమిళనాడులో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఓ గూడ్స్ రైలు తగలబడిపోయింది. ఆ గూడ్స్ రైలు 45 క్రూడ్ ఆయిల్ ట్యాంకర్లతో చెన్నైలోని ఎన్నోర్ నుంచి ముంబై బయలు దేరింది.ఆదివారం తెల్లవారుజామున తిరువల్లూరు చేరుకుంది. ఉదయం ఐదు గంటల ప్రాంతంలో ఎగట్టూరు వద్ద ప్రమాదానికి గురైంది. ఉన్నట్టుండి ఓ ట్యాంకర్‌లో మంటలు చెలరేగాయి. కొద్దిసేపటికే ఆ మంటలు మిగిలిన ట్యాంకర్లకు వ్యాపించాయి. దీంతో మంటలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి.దీంతో గూడ్స్ రైలు పట్టాలపై నిలిచిపోయింది. చెన్నై నుంచి అరక్కోనమ్ రూటు బ్లాక్ అయింది. దక్షిణ మధ్య రైల్వే శాఖ అటువైపు వెళ్లే రైలు సర్వీసులను నిలిపేసింది. ఓవర్ హెడ్ పవర్‌ను కూడా ఆపేసింది. రైలు టైమింగ్స్‌లో మార్పులు చేసింది. ఈ మేరకు మారిన రైలు టైమింగ్స్‌కు సంబంధించిన వివరాలపై ఓ ప్రకటన విడుదల చేసింది. తాజా సమాచారం ప్రకారం.. ఈ ప్రమాదంలో మనుషులు గాయపడ్డం, చనిపోవటం వంటివి జరగలేదు. ఫైర్ ఇంజిన్లు మంటల్ని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాయి.మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో సమీక్ష చేస్తామని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడతామన్నారు. ఇక, రైలు ప్రమాదం నేపథ్యంలో తిరువల్లూరు జిల్లా అధికారులు ప్రజలకు పలు సూచనలు చేశారు. రైలు ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లవద్దని హెచ్చరించారు. శ్వాసకోశ సంబంధమైన సమస్యలు ఉన్నవారు ఇంట్లోనే ఉండాలని, ఏదైనా సమస్య అనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవాలని చెప్పారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

### మళ్లీ విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

## 59 మంది పాలస్తీనీయులు మృతి



గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తూనే ఉంది. తాజాగా డెయిర్ అల్ బలాలో ఆహారం కోసం సహాయక కేంద్రం వద్ద ఉన్నవాళ్లపై కాల్పులకు దిగింది. ఈ దాడుల్లో 59 మంది పాలస్తీనీయులు మృతి చెందారు.మృతుల్లో మహిళలు, చిన్న పిల్లలు ఉన్నారు. గాజాలో దాదాపు 250 లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులకు చేసింది. మిలిటెంట్ల ఆయుధ నిల్వ స్థలాలు, మిస్సైల్ ప్రయోగ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంది. అలాగే సొరంగ మార్గాలపై కూడా ఇజ్రాయెల్ సైన్యం దాడులు చేసింది.హమాస్ను అంతం చేయాలనే లక్ష్యంతో గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది. ఈ దాడుల్లో అమాయక ప్రజలే ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారు. మృతుల్లో కూడా మహిళలు, చిన్నారులే ఎక్కువగా ఉంటున్నారు. ఇజ్రాయెల్ ఇటీవల ఇరాన్తో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ గాజాను మాత్రం వదిలిపెట్టడం లేదు. హమాస్ను అంతం చేసేవరకు దాడులు ఆపేది లేదని ఇప్పటికే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేశారు. అయితే ఈ దాడుల్లో ఎక్కువగా పాలస్తీనా పౌరులే చనిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

## పాల్వంచలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ విస్తృత పర్యటన



**–పలు కుటుంబాలను పరామర్శించిన వనమా రాఘవ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 13 (మన వార్తా ప్రతినిధి)**

పాల్వంచ మండలంలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ పెద్దమ్మ గుడి చైర్మన్ గంగిరెడ్డి సుందర్ రెడ్డి సోదరుడు గంగిరెడ్డి వెంకటరెడ్డి యాక్సిడెంట్లో రాత్రి మరణించగా ఆయన మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన వనమా రాఘవేందర్ పాత సూరారం గ్రామానికి చెందిన బి ర్ ఎస్ నాయకులు శివ నాయనమ్మ నువ్వుల నాగరత్నం ఆకస్మిక మృతి పట్ల సంతాపం తెలియజేసి ఆమె చిత్రపటానికి నివాళులర్పించిన వనమా రాఘవపాల్వంచ మండలం పుల్లయ్య గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నీరుడు రామారావు ఇటీవలే ఆక్సిడెంట్ లో ఇటీవల మృతి చెందారు, రామారావు కుటుంబానికి ధైర్యం చెప్పి చిత్రపటానికి నివాళి ఏఅర్పించిన వనమా రాఘవేందర్ పాత పాల్వంచ నివాసి దండోరా బజార్ కు చెందిన మాజీ మున్సిపల్ కార్మికుడు కంచర్ల సాయిలు అనారోగ్యంతో నిన్న రాత్రి మృతి చెందారు, వారి కుటుంబానికి ధైర్యం చెప్పి పార్థివదేహానికి ఘన నివాళి అర్పించిన వనమా రాఘవేందర్ అనారోగ్యంతో బాధపడుతున్న పాత పాల్వంచ నివాసి చర్ల ముత్తయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి వారి బాగోగులు వనమా రాఘవేందర్ వాకబు చేశారుఈ కార్యక్రమంలో లివనమా రాఘవ వెంట పాల్వంచ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పూసల విశ్వనాథం,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డిష్ నాయుడు,బి ర్ ఎస్ వి నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధుచంద్, తెలంగాణ సురేష్, డాక్టర్ యుగంధర్ రెడ్డి, కలగట్ల నాగిరెడ్డి, మార్గం అంకయ్య, శ్రీశైలం, పాత సూరారం మాజీ సర్పంచ్ గుగులోతు రాంబాబు,జక్కుల వెంకటేశ్వర్లు, నీరుడు రామకృష్ణ, కాసుమల్ల ఉదయ భాస్కర్, నీరుడు కృష్ణ, శెట్టిపల్లి రాంబాబు, వీరన్న,పాండురంగాపురం చిన్నారెడ్డి, తంబళ్ల నాగ సత్యం,గంగపురి బ్రహ్మం, కంచర్ల వెంకన్న, వాసుమల్ల గౌతమ్, కంచర్ల ప్రవీణ్, కంచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు

## గుంతలమయంగా జాలిగామ టు దౌల్తాబాద్ రోడ్డు లి



**గజ్వేల్ జూలై 13,( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ టు దౌల్తాబాద్ వెళ్లే మార్గంలో దుర్గమ్మ టెంపుల్ వద్ద గుంతలమయంగా మారడంతో అటువైపు వెళ్లే ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో పలుమార్లు చిన్న చితక మరమ్మత్తులు చేపట్టిన రోడ్డు పరిస్థితి దయనీయంగా మారింది. ఈదురు గాలులకు చిన్నపాటి వర్షానికి రోడ్డు బురదమయంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు ప్రజలు తిరిగి రోడ్డు దుస్థితి అధ్వానంగా మారింది. ఇదే మార్గంలో గజ్వేల్ . రోజు పాఠశాల విద్యార్థులను తరలించే బస్సులు తిరుగుతుంటాయి. ఈ విషయంలో అధికారులు తక్షణమే స్పందించి గుంతలను పూడ్చి అవసరం మేరకు మరమ్మతులు చేపట్టాలని జాలిగామ గ్రామ ప్రజలు కోరుతున్నారు అలాగే చినుకు పడితే చిత్తడి గా మారుతున్న ఈ మార్గంలో శాశ్వత మైన మరమ్మతులు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## దుందిగల్ విలేజ్ లో దుర్గమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లి



**దుందిగల్, జులై 13,(మన వార్త ప్రతినిధి రాజు)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుందిగల్ మున్సిపాలిటీలో దుందిగల్ విలేజ్ శ్రీ శ్రీ దుర్గమ్మ దేవి బోనాల పండుగ సందర్భంగా లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హారతి సమర్పించారు. అనంతరం కండ్లకోయ సాయి గీత ఆశ్రమం పిఠాధిపతి శ్రీ శ్రీ సాయికుమార్ బాబా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దుందిగల్లో దుర్గమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆదిశక్తి అమ్మవారు శ్రీ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు దుందిగల్ ప్రజలపైన అలాగే రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు చాలా ప్రత్యేకత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిఎచ్. వేంకటేశం,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కావలి గణేష్,లింగం గౌడ్,ఆకుల ప్రేమ్ కుమార్, ఉదయ్, విశ్వనాథ్ గౌడ్, జక్కుల మల్లేశ్,అమరం ముత్యం రెడ్డి ,కొత్తపేట శ్రీను,నవీన్, నర్సింగ రావు, బాల్ రెడ్డి, లక్ష్మణ్, సదానంద్, కోటేశ్వరరావు మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థుల గోడు రాష్ట్రప్రభుత్వానికి వినబడదా




**–ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గుగులోత్ సాయితేజ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 13( మన వార్త ప్రతినిధి)**

జూలూరుపాడు జులై 13: ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సంక్షేమం హాస్టల్ సందర్శించాలని పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని పలు హాస్టల్లో సందర్శించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సాయి తేజ అనంతరం విద్యార్థులతో మాట్లాడే పళ్ళు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు విద్యార్థులు అనేక సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారని ఆవేదన చేశారు. సంక్షేమ హాస్టల్ ప్రారంభమై దాదాపు నెల రోజులు కావస్తున్న సమస్యలతో కొట్టు మాట్లాడుతున్న ఇప్పటివరకు ఉన్నంత అధికారులు సందర్శించకపోవడం ఏంటని అన్నారు. ముఖ్యంగా ఈ సంక్షేమ హాస్టల్ పహరి గోడ లేకపోవడం వల్ల హాస్టల్ కొండ పక్కనే ఉండడ వలన ఎప్పుడు ఏం జరుగుతుందో అనే విద్యార్థి తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్, సాయి ఈశ్వర్ ,సాయి , గణేష్, సాయి ధనుష్ తదితరులు పాల్గొన్నారు

## 94 సంవత్సరాల వృద్ధురాలకు తొంటీ ఎముక ఆపరేషన్ విజయవంతం చేసిన డా. ప్రవీణ్ చీదళ్ళ అభినందనలు తెలిపిన



**–డా.జి.యన్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ : మోదుగు జోగారావు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 13 (మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం : గణేష్ టెంపుల్, జులై (13): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని షణ్ముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ముత్యాలంపాడు గ్రామానికి చెందిన ఇస్రం వజ్రమ్మ, వయస్సు 94 సం.రాలు,బాత్ రూమ్ లో కాలుజారి,తుంటి ఎముక విరిగి,ఇబ్బంది పడుతుండగా, డా.జి.యస్. ఆర్.చారిటబుల్ ట్రస్ట్ వారిని సంప్రదించగా ట్రస్ట్ వాళ్ళు షణ్ముఖ హాస్పిటల్ డా. ప్రవీణ్ చీదళ్ళ ను సంప్రదించగా, పేషంట్ శ్రీమతి వజ్రమ్మ ను హాస్పిటల్ చేర్చుకొని, పేషంట్ వారి కుటుంభ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆరోగ్య శ్రీ పథకంలో పూర్తి ఉచితంగా వైద్యం చేసి, వృద్దురాలికి తుంటి ఎముక ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి ఉచితంగా చేసిన డా. ప్రవీణ్ ఆర్థో ను కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపిన డా. జి.యస్.ఆర్.కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు, పేద ప్రజలకు, గిరిజన ప్రాంతం అయిన కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని డాక్టర్ ని వారి సిబ్బందిని కోరినారు.

## పేద ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ మియాపూర్ ప్రగతి ఎనక్లేవ్ లో ప్రసాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి జులై 13 (వాన వార్త ప్రతినిధి)**

పేద ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ మొవ్వ సత్యనారాయణ అన్నారు ఆదివారం నాడు మియాపూర్ డివిజన్ ప్రగతి ఎంక్లేవ్ లోని పరిధి లో ప్రగతి మండపంలో ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ శ్రీ లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఆన్నారు. సామాజిక సేవ చేయాలనే ఆలోచనతో ప్రసాద్ ఫౌండేషన్ వారు ముందుకు వచ్చిన సందర్భంగా ఉచిత వైద్య పరీక్షలు నిర్ధారించడం అభినందనీయమన్నారు పేద ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు . ప్రసాదు ఫౌండేషన్ వారు ఆధ్వర్యంలో మేడి కోవర్ హాస్పిటల్ వారు కార్డియాక్ ఆర్థోపెటిక్ అంకాలజీ గైనకాలజీ, పీడియాట్రిక్ ,కంటి వైద్య పరీక్షలు ,దంత వైద్య పరీక్షల సమయంలో,అంకాలజీ వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మియాపూర్ ప్రముఖులు సమ్మెట ప్రసాద్, శ్రీరాం ప్రభూ , రాజమళ్ళ నాగేశ్వర గౌడ్, ఆకుల లక్ష్మణ్, పట్టాభిరామ్ జితేంద్ర ,సీనియర్ నాయకులు శ్రీధర్ రవి సీనియర్ నాయకులు మోహన్ ముదిరాజ్, మహేంద్ర ముదిరాజ్ , చౌదరి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

## గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేద్దాం...



**–కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను విస్తృత ప్రచారం చేద్దాం...**
**–బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం...**
**–సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక పథకాలతో పేదల్లో హర్షం...**
**–గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్...**

**గజ్వేల్ జూలై 13( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన చారిత్రాత్మక పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుదామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్ లో బలహీనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు కష్టపడి పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గత 18 నెలల వ్యవధిలో సీఎం రేవంత్ రెడ్డి పంట రుణమాఫీ, 200 ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ 500కే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, తెల్ల రేషన్ కార్డులకు సన్న బియ్యం అందజేత తదితర పథకాల అమలుతో పేద వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతుందని తెలిపారు. అయితే గత ఎమ్మెల్యే ఎన్నికలతో పోల్చుకుంటే నియోజకవర్గంలో పార్టీ బలం మరింత పెరిగిందని, డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నేతృత్వంలో కార్యకర్తలు కష్టపడి పని చేస్తూ పేదల కష్టసుఖాలలో భాగస్వాములు అవుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి, వివిధ రంగాల్లో రిజర్వేషన్ కల్పించే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అమలుకు చర్యలు తీసుకోవడం మంచి పరిణామమని అన్నారు. అంతేకాకుండా కష్టపడిన ప్రతి కార్యకర్తకు నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించేందుకు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రణాళిక సిద్ధం చేయగా, దశలవారీగా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అయితే గజ్వేల్ మున్సిపల్ తో పాటు నియోజకవర్గంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఫ్యాక్స్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, ఇందుకోసం ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ గెలుపుకు బలమని, అవే తమ ఆయుధాలని ఆయుధాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు రాములు గౌడ్ మజీద్ కమిటీ చైర్మన్ మథిన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజహర్ నాయకులు లక్ష్మారెడ్డి, గుంటూకు శ్రీనివాస్, అస్గర్, గాడిపల్లి శ్రీనివాస్, రమేష్ గౌడ్, కొండల్ రెడ్డి, శివులు, గుంటుకు మహేష్ మల్ల రెడ్డి, జహంగీర్, అంజి, షహీద్, సురేష్, ప్రేమ్ కుమార్, భగవంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**జగిత్యాల జిల్లా: జులై 13 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

జగిత్యాల పట్టణంలో ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో పోచమ్మతల్లి బోనాల పండుగ ఆదివారం వైభవంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పులు డిజే పాటల మధ్య యువతీ యువకుల కేరింతల నడుమ పురవీధుల గుండా బయలుదేరి గాంధీనగర్లోని పోచమ్మతల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సంఘం అధ్యక్షులు రాజకుమార్, ఉపాధ్యక్షులు నరేష్, శివ భారత్ శ్రీధర్ ఉన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి ఎన్ సీ సంతోష్



**–ఫిట్నెస్ గ్రూప్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నీ ముగింపు వేడుకలు...**

**గజ్వేల్ జూలై 13( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని వాలీబాల్ అసోసియేషన్ ఫిట్నెస్ గ్రూప్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బాసిడి మహిపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు హరి, రఘుపతి సభ్యులు రాజు యాదవ్, చంద్రం, ఉపేందర్, కన్నా యాదవ్, మద్రి స్వామీ, సమ్మి సాయి, బాల్ రెడ్డి, ఇతర సభ్యుల ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి దాదాపు 32టీములు పాల్గొన్న టీమ్స్ లో విజేతలుగా ఆర్ అండ్ ఆర్ కాలనీ టీమ్ నిలువగా, రన్నరప్ గా అహ్మదిపూర్ టీమ్, థర్డ్ ప్లేస్ లో సెయింట్ జోసెఫ్ టీమ్స్ నిలిచాయి వాలీబాల్ టోర్నీ ముగింపు వేడుకల్లో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలీబాల్ టోర్నీ లో పాల్గొన్న క్రీడాకారులు శుభాకాంక్షలు తెలియజేస్తూ విజేతలుగా నిలిచిన టీమ్స్ కి అభినందనలు తెలియజేసారు అలాగే గజ్వేల్ వాలీబాల్ క్రీడాకు ప్రాణం ప్రోస్తున్న ఫిట్నెస్ టీమ్ సభ్యులు అభినందనీయులు అని అన్నారు

# హాలో దివ్యంగు చలో సిద్దిపేట్



**–దివ్యాంగుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలి...**

**– ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉబ్బాని ఆంజనేయులు...**

**– టీజీడిజేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య...**

**గజ్వేల్ జూలై 13 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
వి హెచ్ పి ఎస్, టిజిడిజేఏసీ వివిధ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16 న హాలో దివ్యాంగు.. చలో సిద్దిపేట్ దివ్యాంగుల జిల్లా మహాసభ కు ముఖ్యఅతిథిగా దివ్యాంగుల ఆత్మబంధువుడు విహెచ్పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉబ్బాని ఆంజనేయులు, టీజీడిజేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా గాని దివ్యాంగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం 4016 పెన్షన్ ను 6016 వరకు, వృద్ధులకు, వితంతువులకు, బీడీ కార్మికులకు 2016 నుండి 4016 వరకు పెన్షన్ పెంచుతామని చెప్పి ఇంతవరకు పెంచకపోవడం చాలా బాధాకరం అని తెలిపారు. ఎన్నో దివ్యాంగుల కుటుంబాలు ఆసరా పెన్షన్ పైన బతుకుతున్నారని తెలిపారు. నేడు సకాలంలో పెన్షన్ పడక ఎంతో ఇబ్బంది పడుతూ వచ్చిన పెన్షన్ కూడా వారి హాస్పిటల్ ఖర్చులకు కూడా సరిపోవటం లేదని చెప్పారు. కొంతమంది దివ్యాంగులు ఒక పూట తింటూ మరో పూట పస్తులు ఉంటూ కాలం గడుపుతున్నారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి దివ్యాంగుల బాధలు కనిపించడం లేదా ? దివ్యాంగులు అంటే ఇంత చిన్న చూపా ? దివ్యాంగులు అంటే వివక్షత ఎందుకో తెలియడం లేదని అన్నారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం లేదు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం..



**ఇల్లంతకుంట జులై 13 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన మండల బీజేపీ నాయకులు.బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద (ఎన్ఆర్ఈజీఎస్) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి 1 కోటి 30 లక్షల రూపాయలు కేటాయించారు.అందులో భాగంగా ఆదివారం రోజున పెద్ద లింగాపూర్ గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండల బీజేపీ నాయకులచే సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్ముల అశోక్ యాదవ్,పయ్యావుల బాలయ్య యాదవ్,కొలనూరి ముత్తక్క,కారేద రమణారెడ్డి,తుమ్మనపల్లి కమలాకర్ రావు,పినికాశి అనిల్ కుమార్,కుమ్మరివెని చరణ్ ముదిరాజ్,కేతిరెడ్డి నారాయణరెడ్డి,అరకుటి అనిల్ కుమార్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు చెల్లించాలి...



**–మిడ్ డే మిల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్...**

**ఇల్లంతకుంట జులై 13 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయం ముందు మండల మధ్యాహ్న భోజన కార్మికులు ఆదివారం రోజున సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మిడ్ డే మిల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ మాట్లాడుతూ వంట కార్మికులకు రావలసిన 8 నెలల కోడిగుడ్ల బిల్లులు,4 నెలల జీతాలు పెండింగ్ లో ఉన్న బిల్లులు త్వరగా చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులను రెండు రకాల కూరలు వడ్డించాలని కార్మికులపై ఒత్తిడి చేస్తున్నారు నిత్యవసర సరుకులు ధరలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచి కార్మికులకుపై భారాన్ని మోపినాయి కానీ విద్యార్థులకు చార్జీలు ఒక విద్యార్థికి 30 రూపాయలు ఇస్తే వడ్డించగలం లేకుంటే ఆగస్టు 10వ తారీకు నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు వెళ్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక ప్రకటనలో తెలియజేస్తున్నామని అన్నారు.నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లిస్తున్న జీతంతో కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రధానమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ప్రతి నెల బిల్లులు ఇవ్వకుండా పిల్లలకు అన్నం ఎలా పెడతారన్నారు.కార్మికులు అప్పుల పాలు అవుతున్నారని,నాలుగు నెలల జీతాలు,బిల్లులు వెంటనే ఇవ్వాలని కోరారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు.అలాగే అన్ని జిల్లాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు వంట చేయడానికి పరికరాలు సరఫరా చేశారు కానీ,రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఇప్పటివరకు సరపర చేయకపోవడం వలన వంట కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు అని పేర్కొన్నారు,60 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ 9 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత,డ్రెస్ కోడ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలంటూ ప్రభుత్వం మా సమస్యలు సానుకూలంగా పరిష్కరించకుంటే జరగబోయే పరిణామాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష,బాలమణి,బాలవ్వ,మల్లవ్వ,వరలక్ష్మి,పోచవ్వ,లక్ష్మీ నరసవ్వ,రేణుక,సుగుణ,సుశీల,ముత్తవ్వ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మీ అమ్మవారి దిష్టికుంభం పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు..



**వేములవాడ , జూలై 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహాలక్ష్మీ అమ్మవారికి దిష్టికుంభం పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య సెస్ చైర్మన్ చిక్కాల రామారావు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థం రాజు, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్ నీలం శేఖర్, కందుల క్రాంతి, నీరటి మల్లేశం, క్రుపాల్,గణేష్, పోతు అనిల్, కుమార్, సందీప్,సాయి,పవన్, హరీష్,రాకేష్,శ్రీనివాస్,నాగరాజు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు.

# రాజన్న ఆలయంలోని పలు విభాగాలను తనిఖీ చేసిన ఈఓ రాదాబాయి..



**వేములవాడ , జూలై 13 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంనకు సంబంధించిన శ్రీ లక్ష్మీ నరాసింహ స్వామి టెంపుల్ గోశాల లో అభివృద్ధి పనులను ,శ్రీ బద్దీ పోచమ్మ టెంపుల్, భీమేశ్వరసదన్ వసతి గృహాలను ఈఓ రాదా బాయి ఆకస్మిక తనిఖీ చేసినారు ఈ సందర్భంగా ఆయా విభాగాల్లో పని చేసే సిబ్బంది కి సూచనలు చేస్తూ సమయ పాలన పాటించాలని భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలి అని సూచించారు భక్తులకు ఇబ్బంది కలిగితే సంబంధింత ఉద్యోగుల పై చర్యలు తీసుకొంటాని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గోన్నారు.

# జాలిగామలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**గజ్వేల్ జూలై 13( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన గజ్వేల్ మార్కెట్ కమిటీ బూరుగుపల్లి కరుణాకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ జాలిగామ గ్రామానికి చెందిన మీసాల నాగరాజు గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యం తో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది ఎలాగైనా తమ కుమారుడిని బ్రతికించుకోవాలని ఉద్దేశంతో అప్పులు తీసుకొచ్చి వైద్యం చేయించిన అర్థం లేకపోయింది వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టుకోగా 60 వేల రూపాయల చెక్కు మంజూరు కావడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు వారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్షపతి, మల్లయ్య, స్వామి, గణేష్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహంకాళి అమ్మవారికి బోనాలు...



**నిజాంపేట జూలై 13**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహంకాళమ్మ తల్లి ఆలయంలో అభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ పురోహితులు వేలేటి విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ ఉజ్జయిని మాత మహంకాళమ్మ బోనాల సందర్భంగా ప్రతి సంవత్సరం గ్రామంలో మున్నూరు సంఘ సభ్యులు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో పాటు మహంకాళమ్మ కు బైండ్ల వారి నృత్య ప్రదర్శనల మధ్య డప్పు చప్పులతో ఊరేగింపుగా తరలి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలను సమర్పిస్తామన్నారు. ఆ మహంకాళి అమ్మ వారి కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధ విహార్ ను సందర్శించిన గగన్ మాలిక్




**–ధమ్మ దీక్షలు చేపట్టాలని సూచనలు...**

**జహీరాబాద్, జులై 13 (మన వార్త):** ధమ్మ దీక్షా కార్యక్రమాలు చేపడుతూ బౌద్ధ ధర్మాన్ని ప్రచారం చెయ్యాలని ప్రముఖ బాలివుడ్ నటులు, బౌద్ధ ప్రచారకులు గగన్ మాలిక్ సూచించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం బూచనెల్లి గ్రామంలో వెలసిన సారనాథ్ బుద్ధ విహార్ ను గగన్ మాలిక్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ విహార్ మహిళా సభ్యులు పూల రేకులను వెదజల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. బుద్ధ విహార్ లో గౌతమ బుద్ధుడి విగ్రహం ముందు బుద్ధ వందనం చేసి, బౌద్ధ విహార్ నిర్మాణానికి కృషి చేస్తున్న బుద్ధిస్ట్ సొసైటి సభ్యులను అభినందించారు. అనంతరం విహార్ లో సమావేశమైన బౌద్ధం అనుచరులతో ఆయన మాట్లాడుతూ బౌద్ధ విహార్ నిర్మాణం ఆలోచన సామన్యమైనది కాదని, నిరంతరం ధమ్మదీక్షా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో బుద్ధుడు చూపిన ధమ్మ మార్గాన్ని అనుసరిస్తూ ప్రచారం చేయవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. డబ్బు, అధికార దాహంతో మనిషి మానవత్వాన్ని మరిచిపోయి తీవ్ర మనోవేదనతో బాధపడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతిని కాంక్షించి ఈ సంవత్సరం నవంబర్ మాసంలో బౌద్ధ భిక్షువులు మహా పాద యాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా లో ఉన్న బౌద్ధ విహార్ నుండి తెలంగాణా రాష్ట్రం నాగార్జున సాగర్ లో ఉన్న భుద్దవనం వరకు 100 మంది బౌద్ధ భిక్షువులతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి పాదయాత్ర కు సమాజ శాంతిని కోరుకునే ప్రజలు సంఘీభావం తెలుపాలని కోరారు. బూచనెల్లి బౌద్ధ విహార్ పూర్తి నిర్మాణానికి సభ్యులకు గగన్ మాలిక్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐబిఎస్ఎస్ సభ్యులు దశరథ్, సుభాష్, రాజ్ కుమార్, బక్కన్న, రాములు, శంకర్, మచ్చేందర్, మొగులయ్య, రాకేష్, గోదావరి, ప్రేమలమ్మ, రేష్మ, ఎస్ఎస్డి జిల్లా అధ్యక్షులు రవికుమార్, డిక్కి నాయకులు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షణ....



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు ఉదయం ఆలయ ప్రధాన ద్వారం అనంతరం స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 400 మంది భక్తులు మహిళ భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ కోలాటాలు వేస్తూ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది కల్పించారు. ఆదివారం రోజు కావడంతో స్వర్ణగిరి దివ్య క్షేత్రానికి భక్తుల సందడి నెలకొంది. స్వామివారి ధర్మ దర్శనానికి మూడు గంటల సమయం , శీఘ్ర దర్శనానికి రెండు సమయం పడుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గిరి ప్రదక్షణలో పాల్గొనుచున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మాకర్త మానేపల్లి రామారావు తెలిపారు. భక్తుల దర్శనం అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.


# బుద్ధ విహార్ ను సందర్శించిన గగన్ మాలిక్



**–ధమ్మ దీక్షలు చేవట్టాలని సూచనలు..**

**జహీరాబాద్, జులై 13 (మన వార్త):** ధమ్మ ధీక్షా కార్యక్రమాలు చేపడుతూ బౌద్ధ ధర్మాన్ని ప్రచారం చెయ్యాలని ప్రముఖ బాలివుడ్ నటులు, బౌద్ధ ప్రచారకులు గగన్ మాలిక్ సూచించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం బూచనెల్లి గ్రామంలో వెలసిన సారనాథ్ బుద్ధ విహార్ ను గగన్ మాలిక్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ విహర్ మహిళా సభ్యులు పూల రేకులను వెదజల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. బుద్ధ విహార్ లో గౌతమ బుద్ధుడి విగ్రహం ముందు బుద్ధ వందనం చేసి, బౌద్ధ విహార్ నిర్మాణానికి కృషి చేస్తున్న బుద్ధిష్ట్ సొసైటి సభ్యులను అభినందించారు. అనంతరం విహార్ లో సమావేశమైన బౌద్ధం అనుచరులతో ఆయన మాట్లాడుతూ బౌద్ధ విహార్ నిర్మాణం ఆలోచన సామన్యమైనది కాదని, నిరంతరం ధమ్మదీక్షా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో బుద్ధుడు చూపిన ధమ్మ మార్గాన్ని అనుసరిస్తూ ప్రచారం చేయవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. డబ్బు, అధికార దాహంతో మనిషి మానవత్వాన్ని మరిచిపోయి తీవ్ర మనోవేదనతో బాధపడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతిని కాంక్షించి ఈ సంవత్సరం నవంబర్ మాసంలో బౌద్ధ భిక్షువులు మహా పాద యాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా లో ఉన్న బౌద్ధ విహార్ నుండి తెలంగాణా రాష్ట్రం నాగార్జున సాగర్ లో ఉన్న భుద్దవనం వరకు 100 మంది బౌద్ధ భిక్షువులతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి పాదయాత్ర కు సమాజ శాంతిని కోరుకునే ప్రజలు సంఘీభావం తెలుపాలని కోరారు. బూచనెల్లి బౌద్ధ విహార్ పూర్తి నిర్మాణానికి సభ్యులకు గగన్ మాలిక్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐబిఎస్ఎస్ సభ్యులు దశరథ్, సుభాష్, రాజ్ కుమార్, బక్కన్న, రాములు, శంకర్, మచ్చెందర్, మొగులయ్య, రాకేష్, గోదావరి, ప్రేమలమ్మ, రేష్మ, ఎస్ఎస్డి జిల్లా అధ్యక్షులు రవికుమార్, డిక్కి నాయకులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షణ



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు ఉదయం ఆలయ ప్రధాన ద్వారం అనంతరం స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శ్రవణా నక్షత్రం సందర్భంగా సుమారు 400 మంది భక్తులు మహిళ భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నామాలను పటిస్తూ కోలాటాలు వేస్తూ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది కల్పించారు. ఆదివారం రోజు కావడంతో స్వర్ణగిరి దివ్య క్షేత్రానికి భక్తుల సందడి నెలకొంది. స్వామివారి ధర్మ దర్శనానికి మూడు గంటల సమయం , శీఘ్ర దర్శనానికి రెండు సమయం పడుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గిరి ప్రదక్షణలో పాల్గొనుచున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మాకర్త మానేపల్లి రామారావు తెలిపారు. భక్తుల దర్శనం అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# శివాలయంలో లలితా సహస్రనామ పారాయణం



**జమ్మికుంట, జులై 13( మన వార్త ప్రతినిధి):** సకాలంలో వర్షాలు కురవాలని శివాలయంలో లలితా సహస్రనామ పారాయణం చేశారు. జమ్మికుంట బొమ్మల గుడి శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో సకాలంలో వర్షాలు కురవాలని కరువు కాటకాలు పోవాలని అన్నపూర్ణ సేవా సమితి వారు మరియు భవానీ భజన మండలి భక్తులు శ్రీ అన్నపూర్ణావిశాలక్ష్మి అమ్మ వార్లకు 15 పర్యాయాలు శ్రీ లలితా సహస్రనామ పారాయణం ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పారాయణం చేశారు. తదనంతరము ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ తీర్థ ప్రసాదం వితరణ తద నంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ లబ్దిదారుల ఆధ్వర్యంలో ఎన్ సీ సంతోష్ కు సన్మానం



**గజ్వేల్ జూలై 13( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఆదివారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల జన్మదిన వేడుకలు జరుపుకున్న ఎన్ సీ సంతోష్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాల వెనక గల డబుల్ బెడ్ రూమ్ లో సమస్యలు పరిష్కారం కోసం , అలాగే పోచమ్మ దేవాలయం అభివృద్ధి కోసం, త్వరలో పోచమ్మ దేవతకు ఆషాడ బోనాలు సమర్పించే కార్యక్రమానికి సహకరించాలని కోరారు.

# గోదావరిఖని బ్రహ్మకుమారిస్ సెంటర్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సామూహిక యోగ ధ్యాన కార్యక్రమం



**గోదావరిఖని జూలై 13 ( మన వార్త ప్రతినిధి)**
గోదావరిఖని బ్రహ్మకుమారిస్ సెంటర్ ఆధ్వర్యంలో సామూహిక యోగా ధ్యాన కార్యక్రమం నిర్వహించారు ఈ యోగా కార్యక్రమంలో వేములవాడ,రాజన్నసిరిసిల్ల,మంచిర్యాలజగిత్యాల, గోదావరిఖని, కోరుట్ల సెంటర్ల ఇన్చార్జిలురాజయోగినిలు,బ్రహ్మకుమారి,కుమారులు పాల్గొని అఖండ సామూహిక ధ్యానయోగ కార్యక్రమం నిర్వహించారు. విశ్వ కళ్యాణం కొరకు విశ్వశాంతి కోసం ఆధ్యాత్మిక చింతన పెంపొందించడానికి గోదావరిఖని బ్రహ్మకుమారిస్ సెంటర్లో ఈ సామూహిక యోగ కార్యక్రమం నిర్వహించామని గోదావరిఖని సెంటర్ ఇంచార్జి పద్మ అక్కయ్య తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రాజయోగులు పాల్గొన్నారు.

# ఘనంగా కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుని కూతురు రిసెప్షన్



**వేములవాడ జులై 13 ( మన వార్త ప్రతినిధి )**
నూతన వధూవరులకు శుభాకాంక్షలు అందజేసిన ప్రముఖులు సీనియర్ జర్నలిస్, తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ మన్నాన్ కుమార్తె వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కామారెడ్డి పట్టణానికి చెందిన రిటైర్ ప్రిన్సిపల్ మొహమ్మద్ ఇక్రాముద్దీన్ కుమారుడు మహమ్మద్ రజి యుద్దీన్ తో అబ్దుల్ మన్నాన్ కుమార్తె వివాహం ఘనంగా జరిగింది. పెళ్లి తర్వాత ఆనవాయితీగా నిర్వహించే రిసెప్షన్ (వలీమా) వేడుకలు సైతం ఘనంగా జరిగాయి. కామారెడ్డి పట్టణంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రిసెప్షన్ వేడుకలకు జరిగాయి. న్యాయవాదులు, జర్నలిస్టులు, వైద్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. రిసెప్షన్ పార్టీలోఇ క్రముద్దీన్ కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు ముబారక్ తెలిపారు. పెండ్లి కుమారుడు మొహమ్మద్ రజి ఉద్దీన్ కుటుంబ సభ్యులు రిసెప్షన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# స్వర్ణగిరిశునీ దివ్య విమాన రథోత్సవం...



**–దేదివ్యమానంగా స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ మహోత్సవం..**
**–శోభాయమానంగా శ్రీనివాసుడి తిరి వీధి ఉత్సవ సేవ..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**
కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు , ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. సాయంత్రం 6 గంటలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 6:30 లకు గోదాదేవి పద్మావతి అలివేలు మంగమ్మల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య విమాన రథోత్సవం భక్తుల గోవింద నామాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు శ్రీ స్వామి వారికి కర్పూర మంగళ హారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానంద కరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్ కు ఘన సన్మానం



**గజ్వేల్ జూలై 13 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, జగ్గయ్య గారి శేఖర్ ఇటీవల నాచారం దేవస్థానం డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం గజ్వేల్ పట్టణంలోని రామాలయం ప్రాంగణంలో ఆర్యవైశ్య నాయకులు పడకంటి రవీందర్, తొడుపునూరి బాలేష్ ఆధ్వర్యంలో జగ్గయ్య గారి శేఖర్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల,పట్టణ యువజన అధ్యక్షుడు గౌరీ శంకర్, అయ్యప్ప దేవాలయం కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్, రుక్మయ్య, జగ్గయ్యగారి శ్రీనివాస్,గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్,అశోక్,విజయ్, ఉప్పల చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించిన బీసీ పొలిటికల్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గుడూషా



**దేవరకద్ర,జులై13(మన వార్త ప్రతినిధి)**
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై హత్యాయత్నంతో పాటు ఆయన క్యూ న్యూస్ కార్యాలయం పై దాడిచేసి ఫర్నిచర్ తో పాటు కంప్యూటర్లను ధ్వంసం చేసిన బిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితకు సంబంధించిన జాగృతికి చెందిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీసీ పొలిటికల్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గుడూషా డిమాండ్ చేశాడు.బీసీ నాయకులంతా రాజకీయంగా చైతన్యమై నేడు రాజ్యాధికారం కొరకు బలంగా బీసీ భావజాలం వ్యాపింపచేస్తున్న ఈ తరుణంలో బీసీ నాయకులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదని కోరారు.నేడు బలంగా బీసీ వాదాన్ని వినిపిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులపై ఇలాంటి దాడులు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని ఆరోపించారు.కవిత ఎమ్మెల్సీ పదవిని వెంటనే రద్దు చేయాలని అదేవిదంగా జాగృతి సంస్థను నిషేధించాలని దాడికి పాల్పడిన వారిని కటినంగా శిక్షించాలని కోరారు.ఇలాంటి దాడులు చేసి బీసీ వాదాన్ని,బీసీ నాయకులను భయపెట్టాలని చూస్తే ఊరుకునే పరిస్థితిలో బీసీ సమాజం లేదని గుడూషా అన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు



**గజ్వేల్ జూలై 13 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం, మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా ఆషాఢ మాసం పూజలు, ఘనంగా నిర్వహించారు, గోమాతకు పూజలు చేసి, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శాకాంబరీ అలంకరణ, గోరింటాకు సమర్పణ, సామూహిక వాసవి పారాయణం, గీతా పారాయణం, కుంకుమార్చన, నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, ఆర్యవైశ్య మహాసభ నాయకులు గంప శ్రీనివాస్, సముద్రాల హరినాథ్, రావికంటి చంద్రశేఖర్, జగ్గయ్యగారి శేఖర్, ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, వాసవి మాత ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని, వాసవి మాత చూపిన బాటలో అందరూ నడవాలని, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు అనంతరం ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్ సౌజన్యంతో ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు ఈకార్యక్రమంలో పురోహితులు శంకర్ పంతులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఆర్యవైశ్య నాయకులు సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, భద్రయ్య,తోట బిక్షపతి, గోలి సంతోష్, రుక్మయ్య, ఎన్ సీ సంతోష్, గంగిశెట్టి వెంకటేశం, సూర ఆంజనేయులు, పొద్దుటూరి చంద్ర శేఖర్,రాజు,ఉమేష్, కైలాస ప్రశాంత్, ఆర్యవైశ్య నాయకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ లో ఉచిత హెల్త్ క్యాంప్..




**జమ్మికుంట, జులై 13( మన వార్త (ప్రతినిధి):** హుజూరాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ఆదివారం ఉచిత హెల్త్ చెకప్ ని, విజేత చిల్డ్రన్స్ హాస్పిటల్ మరియు ఆదిత్య ఐ కేర్ వారి సహకారంతో నిర్వహించామనీ, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకి పిల్లల వైద్య నిపుణుడైన గాదం గంధం రవివర్మ పిల్లలను సమస్యలు అడిగి తెలుసుకుని వైద్య పరీక్షలు చేశారు. సమస్యల ఆధారంగా పిల్లలకు ఉచిత మందులు అందించారు. అలాగే కంటి పరీక్షలు, రక్త నమూనాలు సేకరించి బ్లడ్ గ్రూప్ తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ విద్యార్థులు పౌస్తికరకరమైన ఆహారం తీసుకోవాలని, పిల్లలకు సెల్ ఫోన్ ని దూరంగా ఉంచాలని, అలాగే చిన్న సమస్యలకు సైతం సొంత వైద్యం చేయకుండా, డాక్టర్ ని సంప్రదించాలని సూచించారు. తదనంతరం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు సరైన ఆహారం తీసుకుంటే ఎదుగుదల బాగుంటుందని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, అలాంటప్పుడే విద్యార్థుల హాజరు శాతం కూడా ఎక్కువ నమోదు అయ్యే అవకాశం ఉందని, అప్పుడే చక్కగా నేర్చుకుంటారని తెలిపారు. తదనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ రవివర్మ, అలాగే హాస్పిటల్ యాజమాన్యాన్ని శాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజేత హాస్పిటల్స్ నిర్వాహకుడు దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది మరియు ఆదిత్య ఐ కేర్ సిబ్బంది అనిల్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కి ఘన సన్మానం..



**జమ్మికుంట, జులై 13( మన వార్త (ప్రతినిధి):** సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఎంపిక కావడం పట్ల జమ్మికుంట పట్టణంలోని చాణిక్య మరియు విస్డం కళాశాల యజమాన్యం శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా విద్యాసంస్థల యజమాని దెబ్బట రవీందర్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించడంలో పాటు గత 20 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో రాణిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అధికారులు స్పందించి సత్వర చర్యలు అందించేలా కృషి చేస్తున్న గండి రంజిత్ కుమార్ గౌడ్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విస్డం కళాశాల ప్రిన్సిపల్ విజేందర్ రెడ్డి తో పాటు ప్రభాకర్ ,మల్లారెడ్డి, రవీందర్ శ్రీనివాస్, సదానందం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం




**దేవరకద్ర,జులై13(మన వార్త ప్రతినిధి)** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై హత్యాయత్నంతో పాటు ఆయన న్యూస్ కార్యాలయం పై దాడిచేసి ఫర్నిచర్ తో పాటు కంప్యూటర్లను ధ్వంసం చేసిన టిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కవితకు సంబంధించిన జాగృతికి చెందిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశాడు..బీసీ నాయకులంతా రాజకీయంగా చైతన్యమై నేడు రాజ్యాధికారం కొరకు బలంగా బీసీ భావజాలం వ్యాపింప చేస్తున్న ఈ తరుణంలో బీసీ నాయకులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదని,నేడు బలంగా బీసీ వాదాన్ని వినిపిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులపై ఇలాంటి దాడులు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన ఆరోపణలు చేశారు.కవిత ఎమ్మెల్సీ పదవిని వెంటనే రద్దు చేయాలని అదేవిదంగా జాగృతి సంస్థను నిషేధించాలని దాడికి పాల్పడిన వారిని కటినంగా శిక్షించాలని ఆయన కోరారు.ఇలాంటి దాడులు చేసి బీసీ వాదాన్ని,బీసీ నాయకులను భయపెట్టాలని చూస్తే ఊరుకునే పరిస్థితిలో బీసీ సమాజం లేదని శ్రీనివాస్ సాగర్ అన్నారు.బీసీల పార్టీ వస్తుందని మల్లన్న ప్రకటించిన మరుసటి రోజే ఇలాంటి సంఘటన జరగడం చూస్తే నిజంగా ఇదొక అగ్రవర్ణాల కుట్రగా భావించవలసి వస్తుందన్నారు.

# మహిళల కృషితో బుద్ధుని మార్గం సాధ్యం



**-గగన్ మాలిక్..**

**జహీరాబాద్, జులై 13 (మాన వార్త):** మహిళల కృషితో గౌతమ బుద్ధుడి మార్గం విస్తరిస్తుందని బౌద్ధ ధమ్మ ప్రచారకులు గగన్ మాలిక్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం బూచ నెల్లి గ్రామంలో ఉన్న సారనాథ్ బుద్ధ విహార్ ను గగన్ మాలిక్ సందర్శించారు. బౌద్ధ విహార్ ను నిర్మించి, బుద్ధుడి మార్గంలో నడిచేందుకు ప్రయత్నం చేస్తున్న బుద్ధిష్ట్ సొసైటి మహిళా సభ్యులను ఆయన అభినందించారు. మీ సహకారం తోనే మీ జీవిత భాగస్వాములైన మీ భర్తలు, బుద్ధిష్ట్ సొసైటి సభ్యులు ఈ మహత్తర కార్యక్రమం విజయవంతంగా పూర్తి చెయ్య గలుగుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఇదే క్రమ శిక్షణతో బౌద్ధ మార్గాన్ని అనుసరిస్తూ, సమాజంలో కూడా మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు విహార్ ను సందర్శించడానికి వచ్చిన గగన్ మాలిక్ ను విహార్ సభ్యులు ఘనంగా ఆహ్వానించారు. విహార్ లో గగన్ బుద్ధ వందనం చేసి, విహార్ దర్శనానికి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రేమలమ్మ, గోదావరి, రేష్మ, అనురాధ, దశరథ్, సుభాష్, రాజ్ కుమార్, భక్కప్ప, రాకేష్, రాములు, మచ్చెందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్సిజన్ మిషన్ కు ఆర్థిక సహాయం అందజేసిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన బోడ మల్లయ్య అనారోగ్య రీత్యా రోజు బయోపాక్ మిషన్ రోజు వాడాలని డాక్టర్ల చెప్పడంతో మిషన్ కొనడానికి ఆర్థిక స్తోమత లేక పోవడంతో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యను కలిసి సమస్యను విన్నవించగా వెంటనే మిషన్ కొనడానికి 25000 రూపాయలను బీర్ల ఫౌండేషన్ ఛైర్మన్ బీర్ల అనిత ఐలయ్య , ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య గార్ల ద్వారా బోడ మల్లయ్య భార్య బోడ శ్యామలకి ఆక్సిజన్ మిషను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాదళ్ మండలం అధ్యక్షులు సైదాపురం సురేష్ , గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ నరేష్ , నాయకులు బుగ్గ నవీన్ , బోడ నరేష్ , సీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సాయం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్యకు బాధితుని భార్య ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# డబ్బు కోసం మైనర్ బాలుడి కిడ్నాప్




**-చేదించిన హన్మకొండ పోలీసులు..**

**హనుమకొండ జులై 13(మనవార్త ప్రతినిధి):** డబ్బు కోసం మైనర్ బాలుని కిడ్నాప్ కు పాల్పడిన నలుగురు సభ్యుల ముఠాలోని ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు నిందితులను హన్మకొండ పోలీసులు ఆదివారం అరెస్టు చేసి వీరి చెర నుండి బాలుడిని సురక్షితంగా రక్షించారు వీరిలో మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. వీరి నుండి పోలీసులు ఒక ఆటోను,ఒక కత్తి రెండు పెట్రోల్ బాటిళ్లు,సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో పూరి పద్మ వెడ్స్ బిక్షపత్తి, వయసు: 45 సంవత్సరాలు, ఏనుగులగడ్డ.హన్మకొండ ప్రస్తుతం ఎల్లంతకుంట గ్రామం మండలం, కరీంనగర్ జిల్లా,.పూరి రాజు నరేష్ తండ్రి బిక్షపత్తి, వయస్సు 25 సంవత్సరాలు, ఏనుగులగడ్డ, హన్మకొండ, ప్రస్తుతం చింతిరాల్య కాలనీ, అశ్వాపురం గ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..జెట్టి జ్యోతి వెడ్స్ గంగరాజు, విల్లెజి.రేగుబెల్లి, మండలం.దమ్మగూడెం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు చెందిన వారీగా పోలీసులు గుర్తించగా మరో నిందుతుడు శ్రీకాంత్ ప్రస్తుతం పరారీ లో వున్నాడు.ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ నరసింహారావు వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో ప్రధాన నిందితురాలైన పూరి పద్మ హనుమకొండలో స్థానికంగా నివాసం ఉంటూ బ్రాహ్మణవాడలోని క్యాటరింగ్ నిర్వహించే రమణ అనే వ్యక్తి వద్ద రోజువారి కూలిగా పనిచేసేది. కొన్ని సంవత్సరాలు పాటు నిందితురాలు రమణ వద్ద పనిచేయగా వీరి ఇరువురి మధ్య ఆర్థికపరమైన గొడవలు కారణంగా నిందితురాలు తిరిగి తన స్వగ్రామానికి తిరిగి వెళ్ళిపోయింది.రమణ నుండి నిందితురాలికి డబ్బులు రావాల్సి ఉందని, తన డబ్బులు తనకు తిరిగి రావాలంటే రమణ వద్ద ఉండే అతని దగ్గర బంధువు మైనర్ బాలుడిని కిడ్నాప్ చేయడం ద్వారా తన డబ్బులు తిరిగి వస్తాయని తన కుమారులైన రాజు,శ్రీకాంత్ ల తో పాటు మరో నిందితురాలు జ్యోతి కి వివరించడంతో,ఈ నలుగురు నిందితులు మైనర్ బాలుడిని కిడ్నాప్ చేసేందుకు పథకం వేసుకున్నారు. పట్టుబడిన ముగ్గురు నిందితులను పోలీసులను అదుపులో తీసుకొని విచారించగా మైనర్ బాలుదుని కిడ్నాప్ చేసినట్లుగా నిందితులు అంగీకరించారు.దీనితో హనుమకొండ పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని,మైనర్ బాలుడిని రక్షించి అతని తల్లికి అప్పగించడం జరిగిందని ఏసీపి వెల్లడించారు.నిందితులని పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివ కుమార్, ఎస్ఐ కె. కిషోర్,సల్మాన్ పాషా, కానిస్టేబుల్ వి. అశోక్,డి.కరుణాకర్,బి.సతీష్, వినూష, కారుణ్య, హెజి రవి మరియు యుగేందర్ లను హనుమకొండ ఏసీపి అభినందించారు.

# కొండమీది రాజన్ బాబు పరామర్శించిన బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్



**వరంగల్ జులై 13(మనవార్త ప్రతినిధి):** వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 40 వ డివిజన్ ఉర్సు బొడ్రాయి ప్రాంతానికి చెందిన కన్నతల్లి పొండేషన్ మరియు కన్నతల్లి వృద్ధాశ్రయమం చైర్మన్ కొండమీది రాజన్ బాబు వారి తల్లి కొండమీది అనంతమ్మ గురువారం మరణించిన వార్త తెలుసుకొని వారి నివాస గృహానికి చేరుకొని వారిని పరామర్శించారు పాల్గొన్న వారిలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ రాష్ట్ర కన్వీనర్ బండారి దేవేందర్ రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం వరంగల్ తూర్పు నియోజకవర్గం నగర యూత్ అధ్యక్షులు నాగుల సాగర్ కొండమీది రమేష్ గణేష్ తూర్పు నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ లో ఇందిరమ్మ నిర్మాణ పనులను పరిశీలించిన విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం రోజు ఉదయం మార్నింగ్ వాక్ లో భాగంగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిని , వార్డుల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కార దిశగా కాలనిలో క్షేత్ర స్థాయిలో పర్యటించడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు ఎక్కడికి వచ్చాయో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే త్వరగా బిల్లులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక పట్ల అధికారులు పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఎవరికి ఇల్లు రాలేదని ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వడం జరిగిందని , మొదటి విడతగా ఆలేరు నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వటం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారుడు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప్ సే సిద్ధి కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన జెకె శేఖర్ యాదవ్



**కుత్బుల్లాపూర్, జూలై 13(మన వార్త ప్రతినిధి రాజు)** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది భారత ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "సంకల్ప్ సే సిద్ధి కార్యక్రమం" లో భాగంగా కేంద్ర, రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఈనెల 5 తేదీ నుండి 15వ తేదీ వరకు పర్యావరణ దినోత్సవ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా బీజేపీ నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల గ్రామం గాంధీ విగ్రహం వద్ద ప్రకృతి ఎన్విరాన్మెంట్ సొసైటీ సహకారంతో 500 మొక్కల పంపిణీ మరియు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి , కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, జిల్లా జాయింట్ సెక్రెటరి భరత్ సింహారెడ్ ,132 డివిజన్ కార్పోరేటర్ తారా చంద్రా రెడ్డి మరియు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా తృటిలో తప్పిన ప్రమాదం



**చిన్న శంకరంపేట జూలై 13 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన ఆదివారం చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది, మెదక్ నుండి చిన్న శంకరంపేట వైపు సెంట్రింగ్ బాక్సులతో, కూలీలతో వస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు కిందికి పడిపోయింది, సెంట్రింగ్ బాక్సులు మొత్తం రోడ్డుపై పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది, ట్రాక్టర్ లో ఉన్న కూలీలకు ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.


## విద్యుత్ ఘాతంతో రైతు మృతి



**చేగుంట జూలై 13 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
విద్యుత్ ప్రమాదంలో ఓ రైతు మృతి చెందిన సంఘటన చేగుంట మండలం బోనాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది, రైతు మురారి చిత్తం (50) వ్యవసాయ పొలాల వద్ద బోర్లకు విద్యుత్ సరఫరా కాకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మతులు చేస్తున్న క్రమంలో విద్యుత్ ఘాతంతో రైతు అక్కడికక్కడే మృతి చెందాడు, దీంతో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## హొంబాలే 'మహావతార్ నరసింహ'

# తెలుగులో గీతా ఆర్ట్స్ రిలీజ్




భారతీయ సినిమా రంగంలో పాన్-ఇండియా స్థాయిలో తనదైన ముద్ర వేసిన హొంబలే ఫిల్మ్స్, క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి సరికొత్త యానిమేటెడ్ ఫ్రాంచైజీ 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' ని ప్రారంభించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌లో భాగంగా మొదటి చిత్రం 'మహావతార్ నరసింహ' 2025 జూలై 25న ఐదు భారతీయ భాషలలో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం) అత్యాధునిక 3%ణ% ఫార్మాట్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఈ చిత్రాన్ని గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల చేయనున్నారు.'మహావతార్ నరసింహ' చిత్రం భగవంతుడు విష్ణువు దశావతారాలలో నాల్గవ అవతారమైన నరసింహుడి పురాణ గాథను అత్యాధునిక యానిమేషన్ టెక్నాలజీతో తెరపైకి తీసుకొస్తోంది. హిరణ్యకశిపుడు బ్రహ్మదేవుడి వరం కోసం చేసిన ఘోర తపస్సు, అతని అహంకారం, ప్రజలను హింసించడం, అతని కుమారుడు ప్రహ్లాదుడి అచంచలమైన విష్ణు భక్తి, చివరకు ధర్మ సంస్థాపన కోసం విష్ణువు నరసింహావతారంలో దిగివచ్చే కథను ఈ చిత్రం అద్భుతంగా ఆవిష్కరిస్తుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ అభిమానుల నుంచి అద్భుతమైన స్పందనను రాబట్టింది, గూస్‌బంప్స్ తెప్పించే విజువల్స్, శక్తివంతమైన నేపథ్య సంగీతంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.

## కంటి సమస్య లేని కల్వకుర్తిని తీర్చిదిద్దడమే నా లక్ష్యం ఐక్యతఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**జులై 13 మన వార్తా ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని చింతల కొండా రెడ్డి ఫంక్షన్ హాల్ లోగత పది రోజుల నుండి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ చెన్నై వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా కొనసాగడం జరిగింది. ఈరోజు ముగింపు సందర్భంగా కంటి శిబిరం గురించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ మాట్లాడుతూ పది రోజుల నుండి 7,000 మంది రావడం జరిగిందని 3000 మందికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగిందని ఇప్పటికీ మూడు క్యాంపు లలో 16,000 మంది పాల్గొనడం జరిగిందని 12,000 మందికి కంటి సమస్య పరీక్షలు చేయడం జరిగిందని 4039 మందికి కంటి ఆపరేషన్లు చేయడం జరిగిందని కంటి ఆపరేషన్లు చేయాలంటే ఒక ప్రైవేట్ హాస్పిటల్లో 45 వేల నుండి 50 వేల వరకు ఖర్చు అవుతుందని కానీ ఐక్యత ఫౌండేషన్ శంకర నేత్రాలయం తరపునఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని, పేద ప్రజలు, నిరుపేద ప్రజలే అనకుండా అన్నివర్గాల వారు అన్ని పార్టీలకు అతీతంగా ఈ శిబిరం లో సుమారు కంటి శుక్లాలు ఉండి సమస్య ఉన్న 153 మందికి ఆపరేషన్లు చేశామని, ఈరోజుతో కల్వకుర్తిలో కంటి శిబిరం ముగిసిందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ తెలిపారు. ఇలాంటి కంటి వైద్య శిబిరం కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల కోసం ఆరు నెలలకు ఒకసారి నిరంతరంగాకొనసాగుతుందని, తిరిగి నవంబర్. డిసెంబర్ దసరా దీపావళి పండగల తర్వాత మాడుగులలో నిర్వహించడం జరుగుతుందని సుంకిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ సిబ్బంది, ఐక్యత ఫౌండేషన్ వాలంటీర్లు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న వెంటనే క్షమాపణ చెప్పాలి



**-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూళ్ళ రమేష్...**
**శంకరపట్నం:జూలై13(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూళ్ల రమేష్ డిమాండ్ చేశారు. బీసీల కోసం కవిత చేస్తున్న ఉద్యమాల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రకటన చేసిందని గుర్తు చేశారు. ఉద్యమ కుటుంబంలో నుంచి వచ్చిన కవితను మహిళా అని చూడకుండా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పైగా జాగృతి కార్యకర్తలను చూసి మల్లన్న గన్ మెన్ లు గాల్లోకి కాల్పులు జరపడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను బెదిరింపులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## ఓపెన్ జిమ్ లో రాగి జావా మిల్లెట్స్ పంపిణి



**నిజాంపేట జూలై 13**
**(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల కేంద్రంలోని ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ఓపెన్ జిమ్ లో ఆదివారం యోగ, వ్యాయామం అనంతరం సభ్యులందరికీరాగిజావా మిల్లెట్స్ ను అందించారు. ఉరుగులు పరుగుల జీవితాల్లో యోగ వ్యాయామంతో పాటు మంచి పౌష్టికాహారం ఎంతో అవసరం అన్నారు. ప్రతి ఆదివారం దాతల సహకారంతో ఆరోగ్యకరమైన పండ్లు పదార్థాలు అందిస్తామని ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఇబ్బందులను తీర్చిన యువ నాయకుడుశేశ్రీ యాదవ్ శ్రీశైలం



**జూలై 13 మన వార్తా ప్రతినిధి**
తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామం నుండి తలకొండపల్లి మండలానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా ఉండడంతో గ్రామ ప్రజలు మరియు మండలానికి వెళ్లే వాహనదారులు చాలా ఇబ్బందులకుగురవుతున్నారుఈ విషయాన్ని రాంపూర్ గ్రామ మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండల యువ నాయకుడు శేశ్రీ యాదవ్ శ్రీశైలం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆయన వెంబడే స్పందించి రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకుల సహకారంతో గుంతల మయంగా ఉన్న మట్టి రోడ్డుకు శేశ్రీ యాదవ్ శ్రీశైలం దాదాపు తన సొంత 40,000 రూపాయల ఖర్చుతో( అక్షరాల నలభై వేలు)మొరం కొట్టించి వాహనదారులకు మరియు గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ విషయంపై గ్రామ ప్రజలు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ రోడ్డుకు మొరం కొట్టించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి కటికల యాదయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ దుగ్గాపురం యాదయ్య, రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సప్పిడి ఆంజనేయులు, మాజీ టెంపుల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి తిక్కల వెంకటయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, చిలికం పకీర, నాయకులు చిన్న హరి మోహన్ రెడ్డి, మాధు రామ్ రెడ్డి, బైండ్ల రామదాసు, కటికల పెంటయ్య, మీసాల అంజయ్య, నిమ్మల జంగయ్య, కటికల కొమురయ్య, చిలకం శేఖర్ రొయ్యల చిన్నయ్య, పోలే శ్రీశైలం, సప్పిడి శివ శ్రీకాంత్,చింటూ, జంగిలి, ప్రవీణ్, కిరణ్,శివ తదితరులు పాల్గొన్నారు.